క్లుప్తంగా

పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామ మార్కండేయ పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఈ గౌరవ అధ్యక్షులుగా రాచకొండ స్వామి, బొంద్దుల వెంకటేశం, అధ్యక్షుడిగా భోగ వెంకటయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బింగి సుదర్శన్, ఉపాధ్యక్షులుగా బల్ల నరహరి, చెన్న నర్సింగరావు, ప్రధాన కార్యదర్శిగా బల్ల మురళి, సహాయక కార్యదర్శులుగా నల్ల నగేష్, పొట్టబత్తిని మల్లికార్జున్, కోశాధికారిగా కటుకం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా గొట్టి పాముల శ్రీనివాస్, ఎలగందుల శ్రీనివాస్, వల్లాల నరేష్, భోగ పాండు తదితరులు ఎన్నికయ్యారు.

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం..

రాజాపేట : మండల ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పెంట రామకృష్ణ, అధ్యక్షుడిగా బిర్రు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చాట్లపల్లి సిద్దులు, ప్రధాన కార్యదర్శి పాండు, కోశాధికారిగా ఎలగందుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా లోక సాయి, మడూరి సురేష్, నరేష్ ఎన్నికయ్యారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

రామన్నపేట : సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం అన్నారు. సోమవారం రామన్నపేట-అమ్మనబోలు ఆర్ అండ్‌బీ రోడ్డు నుంచి రూ.40లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఆమె వెంట సర్పంచ్ పిట్ట క్రిష్టారెడ్డి, గునుగంటి శ్రీలతాసురేందర్‌రావు పాల్గొన్నారు.

కళాశాల యాజమాన్యంపై చర్య తీసుకోవాలని వినతి


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మోత్కూరు : సూర్యాపేటలో కొనసాగుతున్న భవిత జూనియర్ కళాశాల యాజమాన్యంపై చర్య తీసుకోవాలని కోరుతూ సోమవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ షేక్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమాదానికి కళాశాల యాజమాన్యం పూర్తి నైతిక బాధ్యత వహించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అన్నెపు వెంకట్, పులకరపు మల్లేషం, బండారి రవి, శ్రీశైలం, అండాలు, స్వాతి పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలు ఇప్పించాలని..

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలో మార్కండేయ దేవాలయం కోసం సాదాబైనామా ద్వారా కొనుగోలు చేసిన భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ పద్మశాలీసంఘం నాయకులు సోమవారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కె.యాదగిరి, ఎం.జానయ్య, పి.నారసింహ, రాపోలు రాజశేఖర్, బూరుగు వెంకటేష్, రచ్చ యాదగిరి, కైరంకొండ నాగభూషణం, సంగిశెట్టి సుదర్శన్, మహేశ్వరం అశోక్, జానకిరాములు, కార్తీక్, మార్కెండేయ, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, హరిబాబు, భాస్కర్ పాల్గొన్నారు.

హద్దులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు..

వలిగొండ : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ రెవెన్యు పరిధిలోని సర్వే నంబర్ 41లో గల వ్యవసాయ భూమి సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు.

న్యాయం చేయాలని మహిళ నిరసన


యాదగిరి ఇంటి ఎదుట నిరసన తెలుపుతున్న బాధితురాలు అంజమ్మ

వలిగొండ: మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన గాజుల యాదగిరి తన వద్ద నుంచి 13తులాల బంగారు ఆభరణాలు, సుమారు రూ.15లక్షల నగదు తీసుకొని సంవత్సరాలు గడుస్తున్నా తిరిగి ఇవ్వడం లేదని అదే గ్రామానికి చెందిన బీసు అంజమ్మ సోమవారం యాదగిరి ఇంటి ముందు నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో తన భర్తతో విడాకుల సమయంలో యాదగిరి పెద్దమనిషిగా వ్యవహరించాడని, ఆ సమయంలో తన అత్తింటి వారు ఇచ్చిన డబ్బులను యాదగిరి తీసుకుని తిరిగి ఇవ్వడం లేదన్నారు. డబ్బులు ఇవ్వమని అడిగితే బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని ఆరోపించింది. ఆమెకు గ్రామంలోని పలువురు మహిళలు మద్దతు తెలిపారు.

అభివృద్ధి పనులకు మోక్షమెప్పుడో?

- ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 25 లక్షల చొప్పున ప్రత్యేక నిధులు మంజూరు
- ఏడాది కావస్తున్నా పలు గ్రామాల్లో ప్రారంభం కాని పనులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు


రహీంఖాన్‌పేటలో సీసీరోడ్డు నిర్మాణానికి వేసిన శిలాఫలకం


సీసీరోడ్డు లేని వీధి

ఆత్మకూరు(ఎం): మండల పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు మోక్షం లభించడం లేదు. గతంలో మండలంలోని తుర్కపల్లి మండలం వాసాలమర్రికి సీఎం కేసీఆర్ వచ్చిన సందర్భంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేకించి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ప్రతి గ్రామ పంచాయతీకి రూ.25లక్షలు మంజూరు చేశారు. మంజూరైన రూ. 25లక్షలతో సీసీ రోడ్లు, కల్వర్టులు, కమ్యూనిటీ హాల్, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. ఈ పనులను నామినేషన్ పద్ధతిలో పంచాయతీ పాలక వర్గాలు గుర్తించిన పనులు చేయాల్సి ఉంది. కానీ పలు గ్రామాల్లో ఇప్పటి వరకు పనులు ప్రారంభించకపోవడంతో అభివృద్ధి కుంటుపడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

మండలంలో ఇలా..

మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 10గ్రామాల్లో ప్రత్యేక నిధల నుంచి చేపట్టాల్సిన పనులను పూర్తి చేశారు. మరో 13గ్రామాల్లో ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. నిధులు మంజూరై ఏడాది కావస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రత్యేక నిధుల కింద మంజూరయిన పనులను పూర్తి చేసి గ్రామాల్లో వసతులను కల్పించాలని పలువురు కోరుతున్నారు.

సొంత డబ్బులతో మొరం పోయించాం



మా గ్రామంలో సీసీ రోడ్డు కోసం ఏడాది క్రితం శిలా ఫలకం వేశారు. ఇంత వరకు సీసీ రోడ్డు వేయలేదు. వానొస్తే బజారంతా బురద అవుతుంది. దీంతో మా వీధిలోని కొంత మందిమి కలిసి సొంత డబ్బులతో మొరం పోయించుకున్నాం.

–కమ్మంపాటి అంజయ్య, రహీంఖాన్ పేట

పనులు పూర్తి చేయాలి



గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. గ్రామాల్లో పనులు చేపట్టేందుకు శిలాఫలకాలు వేశారు. కానీ పనులు మాత్రం ప్రారంభించడం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం.

– మత్స్యగిరి, కూరెళ్ల

త్వరలో పనులు పూర్తి చేయిస్తాం

ఎస్‌డీఎఫ్ నిధుల కింద మండలంలోని 23గ్రామాలకు రూ. 6కోట్లు మంజూరయ్యాయి. ఇట్టి నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులు, కల్వర్టులు, మురుగునీటి కాల్వలు నిర్మించాల్సి ఉంది. మండలంలో ఇప్పటికే 10 గ్రామాల్లో చేపట్టాల్సిన పనులు పూర్తయ్యాయి. పూర్తయిన పనులకు 50 శాతం బిల్లులు చెల్లించాం. మిగతా 50 శాతం బిల్లుల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది. మిగతా 13 గ్రామాల్లో త్వరలో పనులు చేపట్టి పూర్తి చేయిస్తాం.

–సుధాకర్, పీఆర్ఏఈ

పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

భూదాన్‌పోచంపల్లి : విద్యాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలో మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.36లక్షల వ్యయంతో చేపట్టిన పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, సర్పంచ్ మట్ట బాలమణి సుదర్శన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, ఉపసర్పంచ్ పర్వతం పరమేశ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ పర్వతం అశోక్, పర్సమోని జ్యోతిలక్ష్మిసత్తయ్య, ఆకుల లక్ష్మి, పంతంగి కవిత అంజయ్య, చుక్క ధనలక్ష్మి శ్రీనివాస్, జడల అంజయ్య, సంపత్, నర్సింహ, పెద్దబోయిన రామకృష్ణ, హెచ్ఎం యాదగిరి, పంచాయతీకార్యదర్శి శ్రీకాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

మతోన్మాద బీజేపీని తరిమికొట్టాలి

భువనగిరిటౌన్ : మతోన్మాద బీజేపీని తరిమికొట్టాలని సీపీఐ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎల్లంకి మహేష్ అన్నారు. భువనగిరిలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సోషల్ మీడియా శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలను, ప్రజా సమస్యలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకపోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏశాల అశోక్, రమేష్, లక్ష్మయ్య, మల్లేష్, వెంకటేష్, పూజిత తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎల్లంకి మహేష్

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని ఎదుల్లగూడెం గ్రామానికి చెందిన పెద్దబోయిన రవీందర్ ఇటీవల మృతి చెందాడు. అతడితో చదువుకున్న తోటి మిత్రులు సోమవారం రూ. 32వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, తీగల రాజేంద్ర ప్రసాద్, గూడూరు మల్లారెడ్డి, ఏనుగు బాల్ రెడ్డి, వెంకటేశం, కాసుల బాల్ రాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా రామలింగేశ్వర స్వామి రథోత్సవం


భూదాన్‌పోచంపల్లి : రథోత్సవంలో పాల్గొన్న భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు


రామన్నపేట: సిరిపురంలో..

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పరిధిలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. పూలతో అలంకరించిన రథంలో స్వామివారిని నెలకొల్పి డప్పువాయిద్యాలు, మహిళల కోలాటాలతో పుర వీధుల గుండా ఊరేగించారు. అనంతరం హోమం, దిష్టికుంభం నిర్వహించారు. ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీఓ బాలశంకర్, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, సామల మల్లారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్షుడు వలందాసు సత్యనారాయణ, ధర్మకర్తలు అమృతం బాలరాజు, గోలి నరేందర్, సూరెపల్లి మురళి, దేవతల సతీష్, వలందాసు ప్రవీణ్, బొమ్మ కుసుమ, యాదమ్మ, అర్చకుడు అన్నెపర్తి శ్రీనివాసశర్మ పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సిరిపురంలో..

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం రథోత్సవంతో ముగిశాయి. శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను రథంపై గ్రామ వీధుల్లో ఊరేగించారు. గ్రామస్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. మహిళలు కోలాటాలు ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, ఆలయ చైర్మన్ నన్నూరి నర్సిరెడ్డి, కమిటీసభ్యులు వెంకటనర్సు, తుంగ మార్కయ్య, పబ్బు మల్లయ్య, మోటె పద్మ, మిర్యాల రామలింగం, ఆవనగంటి సైదులు, కంకల మల్లేశం, రాపోలు నరేష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి


భువనగిరి : కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న నర్ల నర్సింగ్‌రావు


ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న సుదగాని హరిశంకర్‌గౌడ్

భువనగిరి : తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని నల్లగొండ చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా గోసా–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రం అమలు చేస్తున్న అనేక పథకాలను రాష్ట్రంలో అమలు కాకుండా కేసీఆర్ అడ్డుకుంటున్నారన్నారు. వరి ధాన్యానికి రూ. 1400 వందల నుంచి రూ. 2094 మద్దతు ధర చేసిన ఘనత బీజేపీదే అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ పంబెద్దుల బలరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర సహ ఇన్‌చార్జ్ పట్నం కపిల్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు, బూత్ అధ్యక్షుడు శివలింగం, వేణు, రాము, కౌన్సిలర్లు బోర్ర రాకేష్, విజయబాష్కర్‌రెడ్డి, నాయకులు పోకల రవీందర్, రాళ్లబండి కృష్ణాచారి, ఎట్టయ్య, రమేష్, కిరణ్, పద్మ, రాణి, అనిత, మణి, శివ పాల్గొన్నారు.

మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్

ఆలేరురూరల్ : మాయ మాటలతో సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా గోస– బీజేపి భరోస కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎనమిదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రజలకు చేసిన మేలు శూన్యమన్నారు. రెండు పడకల గదుల ఇళ్ల ఎంత మందికి ఇచ్చారని ప్రశ్నించారు. పీఎం ఫసల్ బీమాను తెలంగాణలో అమలు చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. మోటర్లకు మీటర్లు పెట్టాల్సిన అవసరం లేదన్నారు. నిరుద్యోగ యువతను మోసం చేసిన కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో శక్తికేంద్ర ఇన్‌చార్జ్ పారుపల్లి కృష్ణ, మండల అధ్యక్షుడు దూసరి రాఘవేంద్ర, ప్రధాన కార్యదర్శి, మిట్టపల్లి భాస్కర్ శ్రీనివాస్, పరుషరాములు, మల్లేషం, సతీష్, రాంచందర్, సోమయ్య, రాములు, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ప్రజలు అండగా నిలవాలి

చౌటుప్పల్ : వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ప్రజలు అండగా నిలవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎల్లగిరి, ఖైతాపురం గ్రామాల్లో సోమవారం జరిగిన బీజేపీ కార్నర్ సమావేశాల్లో ఆయన పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు అంజయ్యయాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మండల అధ్యక్షుడు రిక్కల సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ గుడ్డేటి యాదయ్య, ఉపసర్పంచ్ మంజుల, నాయకులు వెంకట్‌రెడ్డి, లింగస్వామి, జంగారెడ్డి తదితరులు ఉన్నారు.

బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

రాజాపేట : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని బేగంపేట గ్రామంలో ప్రజాగోస– బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా కార్నర్ సమావేశాన్ని శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ జెల్ల పరమేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ నిధులను కేటాయిస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కాయితి బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, బూర్గ శేఖర్‌రెడ్డి, భోగ కమలాకర్, కొత్తపల్లి ప్రసాద్, గణేష్, కరుణాకర్, సందీప్, పెంట హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బొమ్మలరామారం : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని చీకటి మామిడి, వాలు తండాలో ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది ఏళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని విమర్శించారు. బీజేపీని బలోపేతం చేసి రానున్న సార్వత్రిక ఎన్నికలో పార్టీ అధికారంలోకి రావడమే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. సమావేశంలో తుమ్మల మురళీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగ రామాగౌడ్, మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, శక్తికేంద్రం ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌నాయక్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వేముల నరేశ్, ఎంపీటీసీ పక్కీర రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్: కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ అన్నారు. మండలంలోని రాయరావు పేట గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొర్ర సంతోషరమేష్, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీటీసీ విజయలక్ష్మీపాండురంగం, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మెడికల్ అధికారి సుప్రియ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సోమవారం సర్పంచ్ బక్క స్వప్న ప్రారంభించారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారికి మందులతో పాటు అవసరమైన కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి చింతకింది కాటమరాజు, ఉపసర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య, వైద్య బృందం మనీష, చంద్రశేఖర్, సత్యనారాయణ, శశికళ, లావణ్య, కమలాకర్ పాల్గొన్నారు.


బీబీనగర్ : కంటి అద్దాలను అందజేస్తున్న ఎంపీపీ సుధాకర్ గౌడ్

ఘనంగా చకిలం శ్రీనివాస్‌రావు జయంతి


శ్రీనివాస్‌రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని బాబు జగ్జీవన్ రాం చౌరస్తా వద్ద చకిలం శ్రీనివాస్‌రావు విగ్రహావిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ఆవిష్కరణ కమిటీ అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు, నాయకులు ప్రమోద్‌కుమార్, రమేష్, రామేశ్వర్‌రావు, శ్యాంసుందరావు, రాహ్మాన్, సురేష్‌రావు, నర్సింహా రావు, సలావుద్దీన్, గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో వీడ్కోలు సమావేశం

మోటకొండూర్: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, అరుణ, నవనీత, వీణ, భాగ్యలక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.


వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న విద్యార్థినులు

దివీస్ సేవలు అభినందనీయం

వలిగొండ : దివీస్ పరిశ్రమ అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గోళ్లేపెల్లిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కోసం దివీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు లు అరుణ, దివీస్ ప్రతినిధులు వల్లూరు వెంకట్ రాజు, సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తారకరత్న మృతి తీరనిలోటు

చౌటుప్పల్ : సినీనటుడు నందమూరి తారకరత్న మృతి తీరనిలోటని దండుమల్కాపురం వార్డు మెంబర్, నందమూరి యువసేన నాయకులు దేప శ్యాం సుందర్‌లు అన్నారు. సోమవారం తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, భిక్షపతి, ముత్యం, బుచ్చయ్య, వెంకటయ్య, చందుపట్ల సాయి, సాయికుమార్, పలువురు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు యూనిట్ల పరిశీలన

ఆత్మకూరు(ఎం): దళితబంధు యూనిట్లను వినియోగించుకుని దళితులు ఆర్థికంగా ఎదగాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్ అన్నారు. సోమవారం మండలంలోని మొరిపిరాల గ్రామానికి అందచేసిన దళితబంధు యూనిట్లను ఆయన పరిశీలించారు. ఆయనవెంట ఎంపీడీఓ బి. యాదగిరి, ఏపీఓ పద్మావతి ఉన్నారు.

వైఎస్సార్‌టీపీలో చేరిక

వలిగొండ : మండలంలోని వేములకొండలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు సోమవారం వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు అతహర్ ఆధ్వర్యంలో ఏవూరి సోమన్న సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిట్ట రాం రెడ్డి, గట్టు రామ్‌చందర్ రావు, కవిత, పద్మ, లక్ష్మణ్ సాయి, రాకేష్ పాల్గొన్నారు.

ఉద్యోగం కోసం ఇచ్చిన డబ్బులు ఇప్పించాలి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గురుకుల జూనియర్ కళాశాలలో వంట మనిషి ఉద్యోగం కోసం తాను ఇచ్చిన రూ.70వేలను తిరిగి ఇప్పించాలని గ్రామానికి చెందిన ఎం. నాగలక్ష్మి కళాశాల సీనియర్ అసిస్టెంట్ బయ్యన్నను సోమవారం డిమాండ్ చేసింది. అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా కళాశాలలో వంట మనిషి ఉద్యోగం ఇప్పించాలని నాగలక్ష్మి కళాశాల సీనియర్ అసిస్టెంట్‌ను 7నెలల క్రితం కలిసింది. ఏజెన్సీకి చెందిన వారు సీనియర్ అసిస్టెంట్ ద్వారా రూ.70వేలు తీసుకొని వంట మనిషి ఉద్యోగం నాగలక్ష్మికి ఇప్పించారు. 7నెలలుగా వంట మనిషి ఉద్యోగం చేస్తుంది. ఇటీవల ప్రభుత్వం క్యాటరింగ్ విధానం తీసుకొని రావడంతో ఉద్యోగం పోవడంతో రూ.70వేలు ఇప్పించాలని సీనియర్ అసిస్టెంట్‌ను నాగలక్ష్మి డిమాండ్ చేసింది. నాగలక్ష్మికి డబ్బులు తిరిగి చెల్లించడానికి ఒప్పందం కుదిరిందని, ఇప్పటికే కొంత మొత్తం చెల్లించారని, మిగతా మొత్తం రెండు రోజుల్లో చెల్లించే విధంగగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ఇట్టి విషయమై సీనియర్ అసిస్టెంట్ బయ్యన్నను వివరణ కోరగా.. నాగలక్ష్మి ఏజెన్సీ వారికి తన ద్వారా డబ్బులు పంపించిందని, తాను ఒక రూపాయి కూడా తీసుకోలేదన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

రామన్నపేట : మండలంలోని నిధానపల్లి మల్లన్న గుట్టపై కొలువై ఉన్న శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం రాత్రి కనులపండువగా నిర్వహించారు. సోమవారం రుద్రచండీ హోవనం చేశారు. నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డిమనీషా దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య, మాజీఎంపీపీ మందడి సునీతరవిందర్ రెడ్డి, మాజీవైస్ఎంపీపీ బద్దుల ఉమారమేష్, ఉపసర్పంచ్ నారపాక అశోక్, ఆలయచైర్మెన్ కొండ మల్లయ్య, మాజీచైర్మెన్ మందడి భూపాల్‌రెడ్డి, మాజీసర్పంచ్ కొండ బుచ్చిబాబు, కమిటీసభ్యులు కడారి భిక్షమయ్య, నర్సింహ, వలమల్ల మల్లయ్య, నారపాక రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

తుర్కపల్లి: ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలోని గంధమల్ల, ఇంద్రనగర్, శ్రీనివాస్‌పూర్, కొండాపూర్, గోపాల్‌పూర్, తిర్మాలపూర్ గ్రామాల్లో చేపట్టిన జోడో యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాజయ్య, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, బోరెడ్డి వనజహన్మంత్‌రెడ్డి, మోహన్‌బాబునాయక్, ప్రతిభారాజేశ్‌నాయక్, మహిళకాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఐనాల చైత్యనమహేందర్‌రెడ్డి, చాడ భాస్కర్‌రెడ్డి, భాస్కర్‌నాయక్, నిఖిల్, సోమోల్ల వెంకటేశ్, సతీష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న బీర్ల అయిలయ్య

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

తుర్కపల్లి : గ్రూపు రాజకీయాలను పూర్తిగా విడనాడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపును ధిక్కరిస్తూ గ్రూపు రాజకీయాలను ప్రోత్స హిస్తున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా పనిచేస్తేనే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో అధకారంలోకి వస్తుందన్నారు. స మావేశంలో కోట సురేష్,నల్ల బాలకృష్ణ, ఓర్సు భిక్షపతి, బూక్య రమేష్ నాయక్, పిడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


ఉపాధ్యాయులతో విద్యార్థులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమమల్కాపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయుడు పులిజాల వెంకటరమణ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, గిరిధర్, రామకృష్ణారెడ్డి, పద్మవతి, రవీందర్, అరుణ, శ్రీలక్ష్మి, బిక్కు, రమ, లింగారావు పాల్గొన్నారు.